క్లుప్తంగా

డిప్యుటేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్: సమస్యల సాధన కోసం సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల స్థానాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై పంపాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరళి కృష్ణవేణి, బట్టు బద్రినాథ్ బుధవారం పేర్కొన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆ పాఠశాలలలో ప్రభుత్వ ఉపాధ్యాయులని డిప్యుటేషన్‌పై పంపించాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఇందూరు జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాపూజీ వచనాలయ ఆస్తులు కాపాడాలి



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయాన్ని కాంట్రాక్టర్ల బారి నుంచి రక్షించాలని, వచనాలయం విద్యార్థులకే అందుబాటులో ఉండాలని సభ్యుడు కోనేరు సాయికుమార్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో వామపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ వచనాలయ పాలకవర్గంలో అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న భక్తవత్సలం నాయుడు (ఢిల్లీ) గతంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాడని ఆరోపించారు. ఆయనపై గతంలో కోర్టులో కేసులు కూడా వేశారన్నారు. ఆయన ప్రస్తుతం బాపూజీ వచనాలయం పాలకవర్గంలో చేరి సంస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నాని మండిపడ్డారు. వచనాలయ ఆదాయ, వ్యయాలు సైతం గోల్‌మాల్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా గెలిచిన వారిలో లిక్కర్ వ్యాపారి ఉండటం శోచనీయమన్నారు. వచనాలయంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, ముషుబ్ పటేల్, రాజు పాల్గొన్నారు.

నేడు చందూరులో ఎమ్మెల్యే పర్యటన


వర్ని: చందూరు మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి నూతనంగా మంజూరైన 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



రెంజల్: మండలంలోని దూపల్లిలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను మాలమహానాడు నాయకులు, యువకులు దహనం చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మతో గ్రామంలో శవయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ఎదుట దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు సాయిలు, అరుణ్, నవీన్, శ్రీకాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మను అధర్మ ప్రతుల దహనం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం దళిత, బహుజన, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో అసమానతలకు కారణమైన మను(అ)ధర్మ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరి ప్రదీప్ మాట్లాడుతూ.. మను అధర్మాన్ని మంట కలుపుదాం.. సమ సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. రాజ్యాంగం అందించిన హక్కులు నేటికి పేద, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు అందడం లేదన్నారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలనాన్నారు. కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు కొంతం మురళీధర్, మర్ల ప్రభాకర్, చిక్కు అన్న, అగ్గు క్రాంతి, చందు, కుశ్వంత్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

ఇందూరులో క్రిస్మస్ వేడుకలు





నిజామాబాద్ రూరల్/ నిజామాబాద్ సిటీ/ మోపాల్/ డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ ధర్పల్లి/ సిరికొండ: క్రిస్మస్ సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే క్రైస్తవులు చర్చిలకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ మత పెద్దలు వివరించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఏసు ప్రభువు బోధనలు ఆయన చూపిన శాంతి, ప్రేమ ఎప్పటికీ ఆచరణీయమని సీఎస్ఐ చర్చి రెవరెండ్ సీహెచ్ జార్జ్ అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని నగరంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. క్రైస్తవులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ ప్రకాశ్, రెవరెండ్ కృపాకర్, సుధీర్ ప్రకాశ్‌రావు, జయప్రసాద్, పవన్ కుమార్, సంజు జార్జ్, మేరి జార్జ్, ప్రసన్న కుమార్, సమీయల్, శోభ, పురుషోత్తం, డేవిడ్, నరేశ్, రుబాన్, ప్రశాంత్ వినోద్ కుమార్, రవి జవన్, చర్చి కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఏసు ప్రభువు బోధనలు, ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మోపాల్ మండలంలోని బోర్గాం(పి), కంజర్, మోపాల్, బాడ్సి, సింగంపల్లి, పలు గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) క్యాథలిక్ చర్చి (పునీత లూర్థుమాత చర్చి), నడిపల్లి సీఎస్ఐ పాస్టరేట్ చర్చి విక్టోరియా హాస్పిటల్ ఆవరణలోని సీఎస్ఐ చర్చితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి, అర్గుల్, పడకల్, జక్రాన్‌పల్లి, కేశ్‌పల్లి, కలిగోట్, కొలిప్యాక్, తొర్లికొండ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను చేపట్టారు. ధర్పల్లి మండలంలో మైలారం, ధర్పల్లి, పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



నడిపల్లి సీఎస్ఐ చర్చిలో..



బోర్గాం(కె)లో షన్ చర్చిలో..



డిచ్‌పల్లి: ధర్మారం(బి)లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న నుడా చైర్మన్ కేశవేణు



సిరికొండ మండలం కొండాపూర్ చర్చిలో..



డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ సీఎస్ఐ చర్చిలో..



జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణ్‌పల్లి చర్చిలో..



డిచ్‌పల్లి విక్టోరియా హాస్పిటల్ సీఎస్ఐ చర్చిలో..



మోపాల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



బోర్గాం(పి) చర్చిలో..



ధర్పల్లి మండలం మైలారంలో..





జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ప్రార్థనకు వస్తున్న యువతులు









నడిపల్లి సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు





వాజ్‌పేయి ఆశయ సాధనకు కృషి చేయాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



ముగ్నిపల్ కార్మికులతో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్/ మోపాల్/ సిరికొండ: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని ప్రగతినగర్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. స్వతంత్ర భారత చరిత్రలో కొద్దిమంది రాజనీతిజ్ఞుల్లో వాజ్‌పేయి అగ్రగణ్యుడని, ప్రగతి ప్రస్థానంపై చెరగని రీతిలో శాశ్వత ముద్ర వేసిన అరుదైన దార్శనికుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, యామాద్రి భాస్కర్, స్వామి యాదవ్, మాస్టర్ శంకర్, బండారు యాదగిరి, ఇప్పకాయల కిశోర్, నారాయణ యాదవ్, దొంతుల రవి, తారక్ వేణు, గడ్డం రాజు, వినోద్, రాజ్‌కుమార్, రణదీశ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి బీజేపీ, బీజేవైఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యాదల నరేశ్, తోట శాస్త్రీ, తోపారం భాస్కర్, దండు శ్రీకాంత్, రచ్చ ఆనంద్, కల్లెడ సదానంద్, చిట్టి పందరి, పసూల నారాయణ, సునీల్, కిరణ్, రాకేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, గోపి, మారుతి, కిరణ్, అజయ్, గంగారెడ్డి, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే



బోర్గాం(పి)లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



సిరికొండలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	72,700		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	70	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
జీర్నుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బచ్చల మల్లి (తెలుగు)-10.20 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్-1.30 బేబీజాన్(హిందీ)-4.05 పుష్ప-2(తెలుగు)-7.00 యుఐ(తెలుగు)-10.35
స్క్రీన్-2	యుఐ(తెలుగు)-1.20 పుష్ప-2(తెలుగు)-4.00 బేబీజాన్(హిందీ)-7.35 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35 పుష్ప-2(తెలుగు)-1.10,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.15 6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-3.20 బరోజ్-3డీ(తెలుగు)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.35 బరోజ్-3డీ -4.10 పుష్ప-2 (హిందీ)-10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.35,7.10, 10.40 పుష్ప-2(హిందీ)-3.05
స్క్రీన్ -4	శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -10.30 1.15 8.05 ,పుష్ప-2 -4.00 యుఐ(తెలుగు)-10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	బచ్చల మల్లి తెలుగు)
నటరాజ్	విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15 ముఫాసా(తెలుగు)- 6.15,9.15
విజయ్	పుష్ప-2 (తెలుగు)

రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం



నగరంలోని బైపాస్ రోడ్డు నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో డివైడర్ల మధ్య, రోడ్డుకు ఇరువైపులా చెట్లు పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్–నిజామాబాద్

బాధితులకు వరం 'సీఎంఆర్ఎఫ్'



బాల్కొండ: ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని, బాధితులకు ఇది వరం లాంటిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బాల్కొండ మండల కేంద్రానికి చెందిన 15 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు విద్యాసాగర్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

మిల్లర్ల మోసాలపై కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు



సుభాష్‌నగర్: జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ మోసాలపై వినియోగదారుల మండలి జాతీయ ప్రధానకార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ మంగళవారం ఢిల్లీలోని కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. సమాచార హక్కు చట్టం–2005 ప్రకారం అందిన సమాచారం మేరకు 41 మంది రైస్‌మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వకుండా కేంద్ర నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మిల్లర్లపై క్రిమినల్ కేసుల దాఖలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. డీఫాల్ట్ అయిన 41 మిల్లుల్లో 9 రైస్‌మిల్లులు ఒక్కొక్కటి రూ.10 కోట్ల నుంచి రూ.58 కోట్ల వరకు బకాయి ఉన్నాయన్నారు. వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

నాట్లు వేసిన విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని సెయింట్ జేవియర్స్ పాఠశాల విద్యార్థులు నగర శివారులోని పొలాలకు వెళ్లి నాట్లు వేశారు. రైతులే దేశానికి వెన్నుముక అని మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని పాఠశాల కరస్పాండెంట్ లత గౌడ్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పొలంలోకి వెళ్లి రైతులతో కలిసి నాట్లు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాకాల నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

సుభాష్‌నగర్: నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పెన్షనర్ల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సెక్రటరీ బస్సీలాల్, చలపతిరావు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

జక్రాన్‌పల్లి: గ్రామాల్లో ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి రవీందర్ సూచించారు. మంగళవారం జక్రాన్‌పల్లి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రవీందర్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో జక్కం బాల్‌కిషన్,నర్సారెడ్డి,గంగారెడ్డి,సతీశ్,వసంత్‌రావు, హరీశ్,జితేందర్‌నాయక్,శంకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్ అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

ధర్పల్లి: మండల కేంద్రంతో పాటు మరియా తండాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో బాలకృష్ణ మంగళవారం పరిశీలించారు. పరిశుభ్రత పాటిస్తూ చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. చిన్నారులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

జక్రాన్‌పల్లి: పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దళిత ఐక్య వేదిక నాయకులు మంగళవారం దహనం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు హరీశ్, వంశీ, సునీల్, బాబన్న, వసంత్‌రావు, వెంగళరావు, బండి చిరంజీవి, గోలి ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

బాల సాహిత్యము చాలా విలువైనది

నిజామాబాద్ రూరల్: బాలసాహిత్యం చాలా విలువైనదని ప్రముఖ కవి, ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అన్నారు. మంగళవారం స్వర్ణ లక్ష్మణరావు సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో కాలూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రచించిన 'కవన కుసుమాలు' పుస్తక ఆవిష్కరణ సభ నగరంలోని లక్ష్మీగణపతి ఆలయంలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి కాసర్ల నరేశ్ రావు హాజరై మాట్లాడారు. పిల్లల్లో రాసే నైపుణ్యం లోపల దాగి ఉంటుందని, దానికి తగిన సందర్భాలను, సన్నివేశాలను కల్పించి రాసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అప్పుడే తెలుగు భాష రాతలో బతుకుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత దారం గంగాధర్, స్వర్ణ సమత, అరుణ్ కుమార్‌శర్మ, శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, అనిల్, దేవసాని కైలాస్, బట్టు శ్రీధర్, భారతి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


వేడుకలకు ముస్తాబైన సీఎస్ఐ చర్చి


సిరికొండ మండలం కొండాపూర్‌లో..

క్రిస్మస్‌కు చర్చీల ముస్తాబు


నిర్మల హృదయ చర్చి బయట అవరణలో..




ధర్మారం(బి)లో పునీత లూర్ధుమాత చర్చి


బర్ధిపూర్ సీఎస్ఐ చర్చి

సాక్షి నెట్‌వర్క్: క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబయ్యాయి. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని చర్చీలు రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. నగరంలోని సీఎస్ఐ చర్చి, నిర్మల హృదయ చర్చి, గ్లోరియర్స్ చర్చీలు విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) పునీత లూర్ధుమాత చర్చి, నడిపల్లి ఫాస్పరేట్ సీఎస్ఐ చర్చి, విక్టోరియా హాస్పిటల్ చర్చి, బర్ధిపూర్ సీఎస్ఐ చర్చి, దూస్‌గాం, కొరట్‌పల్లి, యానంపల్లి, సుద్దులం, మెంట్రాజ్‌పల్లి, టీజీఎస్‌పీ ఏడో బెటాలియన్ శివారులోని చర్చిలను క్రిస్మస్ వేడుకల కోసం అందంగా అలంకరించారు. చర్చీల్లో చిన్న గుడిసెలు ఏర్పాటు చేసి అందులో క్రీస్తు జనన వృత్తాంతం తెలిపేలా అమర్చారు. సిరికొండ మండలం కొండాపూర్, గడ్కోల్, రావుట్ల, చిన్నవాల్గొట్, తాళ్లరామడుగు, నర్సింగ్‌పల్లి, సిరికొండ తదితర గ్రామాల్లో చర్చిలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- అసెంబ్లీ సమయాన్ని ప్రభుత్వం వృథా చేసింది
- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలుగా వ్యవహరించి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ గుప్తా అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో అనవసర విషయాలపై చర్చ పెట్టి విలువైన సభా సమయాన్ని వృథా చేసిందని, తద్వారా ప్రజా సమస్యలు అసెంబ్లీలో చర్చించే సమయం లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్నో కలలతో, లక్ష్యాలతో అసెంబ్లీలో అడుగు పెట్టానని, ప్రజల గొంతుకగా నియోజకవర్గ సమస్యలు వినిపించాలనుకుంటే సమయం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అల్లు అర్జున్‌పై అసెంబ్లీలో 45 నిమిషాలు చర్చ అవసరమా అని ప్రశ్నించారు. గురుకులాల్లో కల్తీ ఆహారంతో చనిపోతే, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే.. హైడ్రా బాధితుల బాధలు, సీఎం సొంతూరులో మాజీ సర్పంచ్ చనిపోతే, హిందువుల గుళ్లపై దాడులు జరిగితే ఎందుకు నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

ఇందూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ముఖ్యంగా 600 డబుల్ బెడ్‌రూం ఇండ్ల మరమ్మతులకు రూ. 1.5 కోట్లు విడుదల చేయాలని ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అర్బన్ నియోజకవర్గంలో 52 వేల మంది ఇండ్లు లేని పేదలు ఉన్నారని, మొదటి విడతలో 7వేల ఇండ్లు ఇవ్వాలన్నారు. ఏడాది కాలంగా సీడీపీ నిధులు విడుదల చేయని ఏకైక ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంతవరకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సమావేశంలో నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, మల్లేశ్ యాదవ్, ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, సాయిరాం, పంచరెడ్డి శ్రీధర్, వేణు, హరీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా నగర మేయర్ దండు నీతుకిరణ్‌తో కలిసి భూమి పూజ చేశారు. నగరంలోని 7వ డివిజన్ చంద్రనగర్‌లో, 17వ డివిజన్ గౌతమ్‌నగర్‌లో, 35వ డివిజన్ హమాల్‌వాడీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. జనరల్ ఫండ్ నుంచి డివిజన్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్లు సుక్క మధు, మాయావర్ సవిత, ఎర్రం సుదీర్ పాల్గొన్నారు.

జనవరి 5న సావిత్రి బాయి పురస్కారాలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో జనవరి 5న బీసీటీయూ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే పురస్కారాలను అందజేయనున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి వారి క్యాంప్ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే పురస్కారాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మాడవేడి వినోద్ కుమార్, ఆర్ గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కంచరి రవికుమార్, రామకృష్ణ, మోహన్, కై రంకొండ బాబు, సతీశ్, రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



నిజామాబాద్ అర్బన్: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా పార్టీ ఆదేశానుసారం రాష్ట్రపతికి కలెక్టర్ ద్వారా మెమోరండం ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్‌కు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నూడా చైర్మన్ కేశవేణుతో కలిసి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ ఆనవాళ్లను తుడిచే ప్రయత్నం చేస్తున్న బీజేపీకి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో రత్నాకర్, అంతరెడ్డి రాజారెడ్డి, గోపి, విపుల్‌గౌడ్, వేణురాజ్, సంతోష్, లింగం, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, బొబ్బిలి రామకృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌ల మాదిరిగా ఇవ్వాలని బీఎల్‌టీయూ అధ్యక్షుడు వెంకట్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట్‌మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 1200 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల మున్సిపల్ కార్పొరేషన్‌కు ఏడాదికి రూ. 47,80,800 నష్టం వాటిల్లుతుందని అన్నారు.

మంగళ్‌దాస్ మహరాజ్‌కు భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: బాబా రామ్ ప్రియదాస్ జీ మహరాజ్ సేవా సంస్థాన్, శ్రీ రామానందచార్య ఆశ్రమ పీఠాధిపతి మంగళ్‌దాస్ మహరాజ్‌కు ప్రముఖ సామాజికవేత్త, మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను మంగళవారం అందజేశారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలో ఖల్సా ఏర్పాటు చేస్తున్న విషయాన్ని జ్ఞానేందర్ దృష్టికి మహరాజ్ తీసుకొచ్చారు. కుంభమేళాలో ఖల్సాకు తమవంతు సహకారం ఉంటుందని జ్ఞానేందర్ తెలిపారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

సుభాష్‌నగర్: నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 'వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌకర్యం' అనే నినాదంతో ప్రచురించిన వాల్‌పోస్టర్లను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వినియోగదారుల ఫోరం చైర్మన్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. మోసపూరిత ప్రకటనలు, సంస్థలపై ఫిర్యాదులు చేయడానికి కేంద్రం హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిందని, వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారులు హెల్ప్‌లైన్ నెంబర్ 1915, వాట్సాప్ నెంబర్ 8800001915కి ఫిర్యాదు చేయాలని సూచించారు. సివిల్ సప్లయ్ డీఎం అంబదాస్ రాజేశ్వర్, ఏఎస్‌వో రవికుమార్ రాథోడ్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతోపాటు ఇందూరు వినియోగదారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పెందోటి అనిల్‌కుమార్, నందు ప్రవీణ్, మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఉద్యోగిపై మేయర్‌కు ఫిర్యాదు



నిజామాబాద్ సిటీ: నగరంలోని దోబిగల్లీలో బల్దియా అసిస్టెంట్ బిల్ కలెక్టర్ శంకర్ అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పలువురు మహిళలు మేయర్ దండునీతూకిరణ్‌కు మంగళవారం ఫిర్యాదు అందజేశారు. వెంటనే విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. దీంతో మేయర్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను కలవాలని సూచించారు.

బల్దియా కొత్త ఉద్యోగులకు దిశానిర్దేశం


ఉద్యోగులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నియామకమైన ఉద్యోగులకు మున్సిపల్ అధికారులు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ ఉద్యోగులకు విధివిధానాలు తెలిపారు. పన్ను వసూళ్లు, పారిశుద్ధ్య విభాగంలో ఉద్యోగులు, విధులు, రోజువారి కార్యక్రమాల గురించి వివరించారు. 44 మంది నూతన సిబ్బందికి గాను ఇప్పటి వరకు 28 మంది జాయిన్ అయ్యారు. ఇందులో నలుగురిని వార్డు ఆఫీసర్లుగా నియమించి మిగతా వారిని పన్నుల వసూళ్లలో సహాయకులుగా నియమించినట్లు డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. శిక్షణలో అడిషనల్ కమిషనర్ ఎస్ శంకర్, మున్సిపల్ మేనేజర్ జనార్దన్ తదితరులు ఉన్నారు.

28న రెండు వామపక్షాలు విలీనం



నిజామాబాద్ సిటీ: తెలంగాణలోని రెండు ప్రధాన వామపక్ష పార్టీలు కలిసిపోనున్నట్లు నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 28న సీపీఐ(ఎంఎల్), న్యూడెమొక్రసీ పార్టీలు రెండు విలీనం కానున్నాయి. దీనికి సంబంధించిన విలీన సభ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు నాయకుడు ఆకుల పాపయ్య పేర్కొన్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయిబాబా, శివకుమార్, రమేశ్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, రాజు, శంకర్, దేవస్వామి, కృష్ణగౌడ్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణపై కఠినంగా వ్యవహరించాలి

ఇందల్వాయి: అడవులు, వన్యప్రాణుల సంరక్షణ విషయంలో సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని బాసర జోన్ సీసీఎఫ్ శర్వనన్, డీఎఫ్‌వో వికాస్ మీనా ఆదేశించారు. ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అన్సాన్‌పల్లి, ధర్పల్లి సెక్షన్లను మంగళవారం వారు సందర్శించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వణ్యప్రాణులకు సాసర్‌పిట్‌ల ద్వారా నీటిని అందించాలని స్థానిక ఎఫ్ఆర్‌వో రవి మోహన్ భట్‌కి సూచించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నర్సరీలను తనిఖీచేసి అటవీ భూముల్లో వీలైనన్ని మొక్కలు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	72,700		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	70	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బచ్చల మల్లి (తెలుగు)-10.20 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్-1.30 బేబీజాన్(హిందీ)-4.05 పుష్ప-2(తెలుగు)-7.00 యుఐ(తెలుగు)-10.35
స్క్రీన్-2	యుఐ(తెలుగు)-1.20 పుష్ప-2(తెలుగు)-4.00 బేబీజాన్(హిందీ)-7.35 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35 పుష్ప-2(తెలుగు)-1.10,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.15 6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-3.20 బరోజ్-3డీ(తెలుగు)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.35 బరోజ్-3డీ -4.10 పుష్ప-2 (హిందీ)-10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.35,7.10, 10.40 పుష్ప-2(హిందీ)-3.05
స్క్రీన్ -4	శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -10.30 1.15 8.05 ,పుష్ప-2 -4.00 యుఐ(తెలుగు)-10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	బచ్చల మల్లి తెలుగు)
నటరాజ్	విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15 ముఫాసా(తెలుగు)- 6.15,9.15
విజయ్	పుష్ప-2 (తెలుగు)

నూతన కమిటీ ఎన్నిక



నిజామాబాద్ నాగారం: బాపూజీ వచనాలయ పరిరక్షణ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాస రాజేశ్వర్, గౌరవ అధ్యక్షుడిగా శివరాజులుగుప్తా, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఆల్గోట్ రవీందర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రవీంద్రనాథ్‌సూరి, డాక్టర్ ఎం రవీందర్, గుజ్జ రాజేశ్వరి, గుజరాతి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోయెడి నర్సింలుగౌడ్, సలహాదారులుగా ఎండీ రఫీక్‌ఖాన్, కార్యదర్శులుగా బాస ప్రకాశ్, మధుసూదన్‌శర్మ, కోశాధికారిగా కొట్టూరు మరుతి గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కోహినూర్ రాజేందర్, కె నవీన్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా జగనామ చంద్రశేఖర్‌శర్మ, వై గోవర్ధన్, ఈసీ మెంబర్లుగా బాపూడి పద్మ, జె నాగమణి, అంబ్ల గజానంద్, నగేశ్‌దయాకర్, ఎండీ అలీమొద్దీన్ ఎన్నికయ్యారు.

బోధన్ టీఎన్జీవోఎస్..



నిజామాబాద్‌అర్బన్: బోధన్ డివిజన్ టీఎన్జీవోఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోఎస్ భవనంలో జిల్లా అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా రాజశేఖర్, కార్యదర్శిగా సాయిలు, ఉపాధ్యక్షులుగా కిశోర్, కోశాధికారిగా గంగాధర్ ఎన్నికయ్యారు. కోఆప్షన్ పద్ధతిన ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు సుమన్ తెలిపారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన మద్దుల శ్రీర్షిక అనే విద్యార్థిని ఎంపికైంది. ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ విలువిద్య టోర్నమెంట్‌లో ప్రతిభ చూపడంతో ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అనంతరం శ్రీర్షికను ప్రిన్సిపాల్ శకుంతలా దేవి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం

ఇందల్వాయి: ఇటీవల మండలంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో వాలీబాల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికైన ముగ్గురు క్రీడాకారులు ఖమ్మంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఎంపీడీవో అనంత్ రావు తెలిపారు. వీరికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం ప్రోత్సాహకంగా రూ. వెయ్యి చొప్పున అందించినట్లు పేర్కొన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

జక్రాన్‌పల్లి: ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్‌లు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో యాటకర్ల దేవేశ్, మహేశ్, సదానంద్, అరుణ్, సంతోష్, యాటకర్ల గణేశ్, సభ్యులు పాల్గొన్నారు.